# 18. స్త్రీ

ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని పూజలు చేసినా. భార్యకెన్ని తాయెత్తులు కట్టించినా వరుసగా అరడజను ఆడపిల్ల లేకలిగారు .. ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొంటూ కూడా మగసంతానం దొరకని మరోప్రయత్నంచేసే సంసారిలా మరోసారి చెట్టెక్కాడు మనోహర్ .... శవాన్ని భుజంపై వేసుకొని చెట్టుదిగి శ్మశానం దిక్కు నడుస్తున్నాడు ... అతన్తో భేతాళుడు....

“ఓ మనిషీ! నిన్ను చూస్తుంటే నీకు నువ్వే కష్టాలను కోరితెచ్చుకుంటున్న వాడిలా అగుపడుతున్నావు...నువ్వేం కోరి నన్ను సాధీనపరచుకోవాలనుకుంటున్నావో చెప్పు .. అన్నాడు...

“అవును.... నేను కష్టాలను కోరే తెచ్చుకుంటున్నాను .. కొడుకు కొడుకని ఐదుగురు ఆడపిల్లల కన్నాను ...ఒక్కగానొక్క మగనలుసు కావాలని తపించి పోతున్నాను...ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, అధిక సంతానం కష్టాలపాలు చేస్తుందని తెలిసినా సరిపెట్టుకోలేక పోతున్నాను– నేను సరిపెట్టుకుందామన్నా నా భార్య, తల్లి సరిపెట్టుకోనిచ్చేలా లేరు – నా వంశాన్ని నిలబెట్టే ఒక్కగానొక్క కొడుక్కావాలి నాకు... అందుకే ఈ ప్రయత్నం– ’ గొణుక్కున్నట్టనుకొని మౌనంగా శ్మశానందిక్కు నడుస్తున్నాడు మనోహర్...

నీవు చెప్పనంత మాత్రాన నీ ప్రయత్నమెందుకో నేను తెలుసుకోలేననుకోకు ... నీ ప్రయత్నం వృధా ప్రయాసని మాత్రం నాకనిపి

సోదరిఅని, ఆడపడుచుఅని గౌరవిస్తే కొందరు దేశాన్ని మునుముందుకు ఇరవై ఒకటవ శతాబ్దంలోకి తీసుకుపోతున్నామని చెప్పసాగారు—పక్కా ప్రజాస్వామ్య రాజ్యాంగం అమల్లోవున్న కాలంలో పుట్టింది రమాదేవి - చదువుకుంది—బుద్ధిజ్ఞానం తెలుస్తున్నకొద్ది పెంపకంలో తనకు, తమ్ము నికిగల భేదాన్ని గమనించింది— పన్నెండేళ్ళామెకు నిండగానే మరిన్ని నిర్బంధాల్లో పెంచడం చూచింది—తల్లిదండ్రుల పెంపకంలో వున్న తాను వాళ్ళకు ఆజ్ఞకుబద్ధురాలై ఉండటం అప్పుడామెకు తప్పనిపించలేదు

తర్వాత రమాదేవికి పెళ్ళయింది—తాను ఇంటిపనులన్నీ చేస్తున్న భర్త దబాయింపులకు గురయింది- భర్త తిట్టినా నోరెత్తకూడదు-తనపై ఎంత అధికారం చలాయించినా కిక్కురుమనకూడదు — నోరుతెరిచి మాట్లాడితే గొడవ-తల్లిదండ్రులతో చెబితే భర్తతో సర్దుకపొమ్మన్నారే తప్ప అతన్నేమనలేదు—మెల్ల మెల్లగా భర్త దబాయింపులకు అలవాటై అతనికి లోబడివుండడం మంచిదని సరిపెట్టుకుంది రమాదేవి—

కొద్ది సంవత్సరాలకామెకు సంతానం కలిగింది—కొడుకు చిన్న ప్పట్నుంచే తనపై అధికారం నడిపించడం గమనించింది-తనను తావే పోవే అని పిలుస్తు చిన్నవాడైనా డామినేట్ చేయడం, వాటిని తండ్రి సమర్ధిస్తూ ప్రోత్సహించడం గమనించింది—తన రక్తంపంచుకొని పుట్టి తన చేతుల్లో పెరిగిన కొడుకు తనపై రోజురోజుకూ అధికారం చలా యించడం ఎందుకో ఆమెకర్థమయ్యేదికాదు- ఆ విషయమే ఆమె ఆలో చనకందలేదు—

కథ చెప్పడం ఆపి భేతాళుడు

తన చేతులో పెరుగుతున్న కొడుకు కూడా రమాదేవిపై ఎందు కధికారం నడిపిస్తున్నాడు—?

భర్త తండ్రి విషయంలో సర్దుకు పోయిన రమాదేవి కొడుకు విషయంలో ఎందుకు బాధపడుతుంది__?

ఆ దేశంలోని అందరి విషయంలోనూ ఇలాగే జరుగుతుందా–?

ఈ ప్రశ్నలకు జవాబులు తెలిసీ చెప్పకపోయావో మరో రెండు జతల కవల ఆడపిల్లలు పుట్టేలా శపిస్తాను–జాగ్రత్త–అన్నాడు భేతాళుడు

"ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులెన్ని ఉపన్యాసాలి స్తున్నా ఆ దేశంలో ఇంకా పురుషాధిపత్యం కొనసాగుతూనేవుంది — చిన్నప్పట్నుంచే ఉగ్గుపాలతో మగవాడు ఆడదానికంటే గొప్పవాడన్న భావాన్ని నూరిపోస్తూ పెంచుతారు–అందుకే రమాదేవి కొడుకు మామూలుగానే తల్లిపై అధికారం నడిపించ ప్రయత్నించాడు — సమాజంలోని లోపమైన ఈ విషయాన్ని గ్రహించక రమాదేవి తండ్రి భర్తలు అధికారం చలాయించినా భరించిన భర్త తనచేతుల్లో పెరుగుతున్న కొడుకు తనపై అధికారం చేయబోతే బాధపడింది– ఇది పురుషస్వామ్య వ్యవస్థ లోని దుర్లక్షణమే కాని ఆమె కొడుకు ఒక్కడిదికాదు–

ఆ దేశంలోని మెజారిటీ కుటుంబాల విషయంలో రమాదేవి విషయంలో జరిగినట్టే జరుగుతుంటుంది–''

మనోహర్‌కు మౌనభంగం కాగానే శవంతోసహా మాయమై మళ్ళీ చెట్టెక్కాడు భేతాళుడు.

[కోల్ బెల్ట్ వారపత్రిక]